# పత్రికా ప్రకటన

తేది: 01.12.2022

ద్రావిడ విశ్వవిద్యాలయ బయోటెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా “ఉద్భవిస్తున్న వైరల్ ఇన్ఫెక్షన్లు: సవాళ్ళు మరియు అవకాశాలు” అనే అంశంపై ఒక్క రోజు జాతీయ కార్యశాల (వర్క్‌షాపు)ను నిర్వహించారు. గురువారం వర్శిటీ ఎమెనో సెమినార్ హాలులో నిర్వహించిన సదస్సుకు ముఖ్య అతిథిగా వర్శిటీ ఉపాధ్యక్షులు ఆచార్య తుమ్మల రామకృష్ణ, విశిష్ట అతిథిగా రెక్టార్ ఆచార్య టి.అనురాధ, గౌరవ అతిథిగా రిజిస్ట్రార్ డా.ఎ.కె.వేణుగోపాల్‌రెడ్డి, ప్రత్యేక అతిథిగా డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య వల్లూరి లోకనాథంలు పాల్గొనగా సదస్సు కీలకోపన్యాసం చేసేందుకు కుప్పం పీఈఎస్ వైద్య కళాశాల కమ్యూనిటీ మెడిసిన్ ప్రొఫెసర్ బి.ఎ.ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆచార్య తుమ్మల రామకృష్ణ మాట్లాడుతూ... శాస్త్ర సాంకేతిక విద్యలు అభివృద్ధి చెందకవుంటే ఈ ప్రపంచం ఇంత ఆరోగ్యంగా ఉండేది కాదన్నారు. కళలన్నీ కూడా మానవుడ్ని ఆనందంగా వుంచుతుందని శాస్త్రం మానవుడ్ని ఆరోగ్యంగా ఉంచుతుందన్నారు. కావున ప్రతి ఒక్కరూ ఆహారపు అలవాట్లు, వ్యాయామాలు, శాస్త్రం లాంట వాటిపై అవగాహన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఒకప్పట్లో అనారోగ్యం అంటే మనకు గుర్తువచ్చేది జ్వరం మాత్రమే అని.. ప్రస్తుతం ఎన్నో రకాల జబ్బులు, వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. దీనికి ఉదాహరన కరోనా లాంటి మమమ్మారి అని తెలిపారు. కరోనా వల్ల మొత్తం ప్రపంచ వ్యాప్తంగా జీవితం అస్తవ్యస్తమైందన్నారు. శాస్త్ర సాంకేతిక అభివృద్ధి లోకకల్యాణానికి ఉండాలే కానీ.. లోకవినాశనాని ఉండకూడదని అన్నారు. ఎయిడ్స్ లాంటి వ్యాధులపై ప్రస్తుతం అందరికీ అవగాహన అవసరమని అన్నారు. శారీరక సంబంధాలు, విపరీత పోకడాల వల్ల మనిషి తనలో ఉన్నటువంటి ఇమ్యూనిటీ శక్తిని కోల్పోతున్నాడని అన్నారు. కావున జబ్బులు రాకముందే నివారణ మార్గాలను అనుసరించడం ఉత్తమమైన మార్గమని అభిప్రాయపడ్డారు.

రెక్టార్ ఆచార్య టి.అనురాధ మాట్లాడుతూ... కరోనా సమయంలో కొన్ని నగరాల్లో కరోనా బాధితులకు రిస్క్ చేసి యువత చాలా సహాయం అందించారని అన్నారు. ఎయిడ్స్ వ్యాధితో బాధపడుతున్న వారికి సమాజంలో చిన్నచూపు చూసేవారమని.. అయితే నేడు ఎయిడ్స్‌పై సమాజంలో అవగాహన పెరగడం వలన హెచ్ఐవి రోగులను మనతో పాటు కలుపుకుంటూ వెళ్తున్నామని అన్నారు. ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగివుండి ఎయిడ్స్ రహిత సమాజంగా తీర్చిదిద్దేందుకే ఇలాంటి రోజును జరుపుకుంటున్నామని అన్నారు.

రిజిస్ట్రార్ డా.ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... కోవిడ్ వైరస్ వచ్చిన తరువాత మాస్కులు పెట్టుకోవడం, సామాజిక దూరం పాటించడం, శానిటైజర్లు వాడం, చేతులను శుభ్రంగా కడుక్కోవడం వంటివి నేర్చుకున్నామని అన్నారు. ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉంటూ హెచ్ఐవి ఎయిడ్స్ రాకుండా నివారణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చిన్న చిన్న వాటికి ఆకర్షితులై జీవితాలను నాశనం చేసుకోకుండా స్థిరత్వంగా ఉంటూ ఎలాంటి చెడు వ్యసనాలకు అలవాటుపడకుండా జాగ్రత్తగా మిమ్మల్ని మీరు కాపాడుకుంటూ పక్క వారిని కూడా హెచ్చరిస్తూ ఉండటానికి ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సైన్స్

అభివృద్ధి ఒకర్ని నాశనం చేయడానికి కనుగొనకూడదని అభిప్రాపడ్డారు. చెడు మార్గాలను అనుసరించే వారికి తాత్కాలికంగా కొద్ది కాలమే వారికి పైచేయి సాధించి తృప్తినివ్వచ్చని.. దాని పరిణామం తరువాతి కాలంలో వారికే తీవ్రమైన నష్టం కలిగిస్తుందన్నారు.

కుప్పం పీఈఎస్ వైద్య కళాశాల కమ్యునిటీ మెడిసిన్ ప్రొఫెసర్ బి.ఎ.ప్రవీణ్ కుమార్ కీలకోపన్యాసం చేస్తూ... హెచ్ఐవి ఎయిడ్స్ గురించి చర్చించుకోవడానికి సిగ్గుపడుతూ వుంటామని.. దీంతో ఎయిడ్స గురించి సగం సగం తెలుసుకుంటూ వ్యాధి ఎక్కువగా వ్యాపించడానికి అవకాశం ఉంటుందన్నారు. కరోనా వచ్చి చాలా ప్రాణాలు పోయాక అందరు వైరస్ పట్ల అవగాహన పెంచుకున్నామన్నారు. ఈ హెచ్ఐవి ఎయిడ్స అనేది విశృంఖల శృంగారం.. ఒకరి కంటే ఎక్కువ మందితో శారీరక సంబంధాలతో ఎక్కువగా ఎయిడ్స్ బారిన పడుతున్నామని అన్నారు. హెచ్ఐవీ ఎయిడ్స్ ఉన్న వారి రక్తం ఇతరులకు ఎక్కించడం వల్ల, కలుషిత సిరంజీల వల్ల వ్యాధి సంక్రమిస్తుందన్నారు. హెచ్ఐవీ సోకితే.. శరీరంలో రోగ నిరోధక శక్తి తగ్గిపోయి జలుబు తదితర అంటురోగాల బారిన త్వరగా పడతారని.. ఆరోగ్యం క్షీణించినప్పుడు సీడీ 4 పరీక్షలో కణాల సంఖ్య 200 కంటే తక్కువగా ఉన్నప్పుడు ఎయిడ్స్‌గా పరిగణిస్తారన్నారు. సెలూన్లలో కొత్త బ్లేడ్ వాడేలా చూసుకోవాలని.. శానేరీరక సంబంధాత నియంత్రణ, ఇతర స్వీయ జాగ్రత్తలతో ఈ మహమ్మారి బారిన పడకుండా కాపాడుకోవచ్చని అన్నారు.

డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య వల్లూరి లోకనాథ మాట్లాడుతూ... ఎయిడ్స రహిత సమాజంగా తీర్చిద్దే కార్యక్రమంలో భాగంగానే వర్శిటీలో ఇలాంటి సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎయిడ్స్ గురించి తెలుసుకోవాలని.. ఎయిడ్స్‌కి మనం దూరంగా ఉండాలన్న నినాదాన్ని పాటించాలని కోరారు.

ఈ సదస్సులో బయోటెక్నాలజీ బివోఎస్ ఛైర్మన్ ఆచార్య సి.వరదరాజులునాయుడు అధ్యక్షత వహించగా బయోటెక్నాలజీ విభాగాధిపతి ఆచార్య ఎం.మస్తాన్ విభాగం యొక్క పరిచయం చేశారు. అనంతరం సదస్సుకు విచ్చేసిన అతిథులకు శాలువాలతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా సదస్సు ఆర్గనైజింగ్ సెక్రటరీ డా.ఎస్.రాజేశ్వరరెడ్డి సదస్సుకు ధన్యవాదాలు తెలిపారు.

ఈ సదస్సులో బయోటెక్నాలజీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా.బి.శ్రీనివాస్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.డి.శ్రీప్రియ, బోధన బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

**– డా.ఎమ్.ఎస్.దుర్గాప్రవీణ్, పిఆర్ఓ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం**


DRAVIDIAN UNIVERSIT
Srinivasavanam, Kuppam - 517 426, (A.P.)
One Day National Lecture Work
On
Emerging Viral Infections : Challenges and Oppor
Date :01-12-2022, Time : 10.30am , Venue : Emeneau Guest
Organized by
Department of Biotechnology,
School of Herbal Studies and Nature Scienc
Dravidian Universit
am,A.P




ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి


శ్రీ వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి
ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్




DRAVIDIAN UNIVERSIT
Srinivasavanam, Kuppam - 517 426 (A.P.)


DRAVIDIAN
One Day
Emerging Viral
Date :01-12-2022,

